



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక


CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 184 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 08 అక్టోబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## -మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష-అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ



హైదరాబాద్,అక్టోబర్ 7(సమయజ్యోతి):

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది.

☞మిగతా 2 లో

# పత్తి రైతులకు అండగా ఉంటాం

## -సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
## -కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు

న్యూఢిల్లీ,అక్టోబర్ 7(సమయజ్యోతి):



పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా

☞మిగతా 2 లో

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

## ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్

హైదరాబాద్,అక్టోబరు7 (సమయజ్యోతి):



తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యం గా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించు కోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని

☞మిగతా 2 లో

# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ ప్రకటించిన నోబెల్ కమిటీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 7(సమయజ్యోతి):

ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డను సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకో నున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు.

# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

## 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు




హైదరాబాద్,అక్టోబర్ 7(సమయజ్యోతి):

ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి

# రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

## తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు

హైదరాబాద్,అక్టోబర్7(సమయజ్యోతి):

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

# స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు

ముంబయి,అక్టోబర్ 7(సమయజ్యోతి):

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు బలాన్ని ఇచ్చాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమిత మయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభ మైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.


# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## ప్రకటించిన నోబెల్ కమిటీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 7(సమయజ్యోతి):

ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్. డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డను సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకో నున్నారు. ఇప్పటికే తొలి


☞మిగతా 2 లో

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## -మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష-అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింగ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింగ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

## -సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి-కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు

మొదటిపేజీ తరువాయి

ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి. రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎలాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

మొదటిపేజీ తరువాయి

చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

# కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం

## వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,అక్టోబర్7(సమయజ్యోతి): ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహానీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు.

# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ ప్రకటించిన నోబెల్ కమిటీ

మొదటిపేజీ తరువాయి

ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

## ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్

మొదటిపేజీ తరువాయి

మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.

# ఎంబీబీఎస్ సీట్లు సాధించిన నిరుపేద విద్యార్థినిలకు డాక్టర్ బాబూరావు దంపతుల చేయూత

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 7సమయజ్యోతి

దేశవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన నిట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఇద్దరు నిరుపేద విద్యార్థినిలకు స్థానికంగా ఉన్నతాధికారుల చేయూత లభించింది. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల సంధ్యారాణి, ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన మేడి నాగేశ్వరిలు ఎంబీబీఎస్ సీట్లు సాధించినప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజులు చెల్లించే స్థోమత లేక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం కొత్తగూడెం అమృత హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇరుకు బాబూరావు దంపతుల దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూరావు సతీమణి డాక్టర్ జయశ్రీ చేతుల మీదుగా సంధ్యారాణికి ?15,000, నాగేశ్వరికి ?10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ మాట్లాడుతూ, "మీరిద్దరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. భవిష్యత్తులో ప్రభుత్వ వైద్యులుగా ఎదిగి పేదలకు వైద్య సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని విద్యార్థినిలను ఆశీర్వదించారు. తరువాత మాట్లాడుతూ డాక్టర్ బాబూరావు, "ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు భవిష్యత్తులో మరింత సహాయం అందిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తంబర్ల పుల్లారావు, కొమ్మిగిరి వినోద్, విద్యార్థినుల తల్లిదండ్రులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏసీపీ విష్ణుమూర్తికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

## గుండెపోటుతో హైదరాబాదులో మృతి

## వెంగన్నపాలెం గ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

జూలూరుపాడు అక్టోబర్ 7సమయజ్యోతి

మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఏసీపీ విష్ణుమూర్తి (హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగం) గుండెపోటుతో ఆదివారం రాత్రి హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన పార్థివదేహాన్ని సోమవారం స్వగ్రామం వెంగన్నపాలెంకు తరలించగా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ ఏఎస్పీ రామోజీ రమేష్, డీఎస్పీ వెంకన్న బాబు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పదవీ విరమణ పొందిన పోలీస్ సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, ఇంటెలిజెన్స్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ హరి సింగ్, జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్‌స్పెక్టర్ బాధావత్ రవి తదితర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది నివాళులు అర్పించారు. తరువాత ప్రభుత్వ లాంఛనాలతో విష్ణుమూర్తి అంత్యక్రియలు నిర్వహించారు. ఏసీపీ మరణం పట్ల జిల్లా పోలీస్ వర్గాలు, స్నేహితులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.





# అందోల్ కు వేయి కోట్ల తో అభివృద్ధి పనులు.

ఆందోల్ మండల్ అక్టోబర్ 7 సమయజ్యోతి:- కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అభివృద్ధిలో భాగంగా నేడు ఆందోల్ నియోజకవర్గానికి వేయి కోట్ల అభివృద్ధి పనులను మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందని నియోజకవర్గ ప్రజలు అన్నారు. అంతేకాకుండా ఆందోల్ లో నర్సింగ్ కాలేజ్, 150 పడకల మాతా శిశు ఆసుపత్రిని కూడా నిర్మించడం జరుగుతుంది. ఆందోల్ అభివృద్ధితో ఉపాధి దొరుకుతుందని నిరుద్యోగుల కూడా సంతోషపడుతున్నారు. అజ్జమారి బ్రిడ్జికి నిధులు మంజూరు కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్ శివశంకర్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, డాకూరి శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, తుడుం యాదయ్య, ఖలేదు, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు చోటు ఖాన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# మజిద్ పక్కనే మురుగు నీటి దుర్వసనను భరించలేక పోతున్నాం. ముస్లిం యూత్.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత పట్టణంలోని జామియా మజీద్ పక్కనే మురుగు నీరు నిల్వ వలన దురువాసన మజీద్ లో నమాజ్ చదివే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 1 వార్డు పరిసరాల ప్రజలు వారి బాత్ రూమ్ లు, మరుగు దొడ్ల నుండి వచ్చే కలుషితమైన నీరు మజీద్ వెనుక భాగంలో నిలువ ఉండడంతో దుర్వాసన, కంపు వాసన భరించలేకపోతున్నారు. నిలువ నీటిలో పాములు, తేళ్లు, విషపురుగులు సంచరించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని జామియా మజీద్ యూత్ మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగరాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అల్తాఫ్, ఆరిఫ్ మహబూబ్ పాషా, అయూబ్, సమీర్, ఇమ్రాన్, సయ్యద్, హనీఫ్, షాకీర్, ఖాదర్,మాహిమూద్ తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ హరిత సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ %డ% బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు. వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

### భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్%డ%బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఆర్%డ%బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 వ తేదీలలో న్యూఢిల్లీలో నిర్వహించబడనున్న "న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం" అంశంపై జాతీయ సదస్సులో పాల్గొనుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఇద్దరు న్యాయవాదులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లు కోరడం జరిగిందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి .పి.నీరజ సూచనతో మన జిల్లా నుంచి కూడా ప్రతి విభాగంలో ఇద్దరి పేర్లు వారి పనితీరును పంపించడం జరిగిందని అందులో నుండి ఈ.జ్యోతి, (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్), ఆర్.అరుణ (ప్యానెల్ అడ్వకేట్) ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన న్యాయవాదులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజను మర్యాదపూర్వకంగా కలిశారు..



# నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా ప్రజలకు హెచ్చరిక జారీ

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 07.

నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరు మరియు ఫోటోను ఉపయోగించి నకిలీ వాట్సాప్ ఖాతా సృష్టించిన విషయం వెలుగులోకి రావడంతో జిల్లా పరిపాలన అధికారిక హెచ్చరికను జారీ చేసింది. ఆ నకిలీ ఖాతా ద్వారా కలెక్టర్ పేరుతో వివిధ వ్యక్తులకు, ప్రభుత్వ అధికారులకు సందేశాలు పంపుతున్నట్లు సమాచారం.జిల్లా పరిపాలన స్పష్టంచేస్తూ తెలిపింది జిల్లా కలెక్టర్ ఎలాంటి వ్యక్తిగత సందేశాలు పంపలేదని, ఆ ఖాతా పూర్తిగా నకిలీదేనని ధృవీకరించింది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేయబడింది. నకిలీ ఖాతా సృష్టించిన వారిపై తక్షణ విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.అధికారులు, మీడియా ప్రతినిధులు, మరియు ప్రజలు ఇలాంటి నకిలీ ఖాతాల నుండి వచ్చే సందేశాలకు ప్రతిస్పందించవద్దని, పంచుకోవద్దని, లేదా ఫార్వర్డ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అన్ని అధికారిక సమాచారాన్ని కేవలం ప్రభుత్వ అధికారిక ఫోన్ నంబర్లు లేదా ధృవీకరించబడిన చానెల్స్ ద్వారానే నిర్ధారించుకోవాలని సూచించారు.జిల్లా పరిపాలన ప్రజల సహకారం కోరుతూ, ప్రభుత్వ అధికారులను అనుకరించే నకిలీ ఖాతాలు లేదా అనుమానాస్పద సందేశాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసింది.



# సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, అక్టోబర్ 07 :

వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద కొనసాగుతున్న రిజర్వాయర్ పనులను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. నీటి ప్రవాహాలతో కూడిన వాగులు, ఎత్తైన కొండ ప్రదేశాలను కాలి నడకన దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లూయిస్ ల నిర్మాణానికి అవసరమైన స్థలం విషయమై రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం నెలకొని ఉన్న ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. టోపో షీట్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా స్థల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో సర్వే పూర్తి చేయాలని ఇరు శాఖల అధికారులను ఆదేశించారు. స్లూయిస్ ల నిర్మాణానికి అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. అప్పటి లోగా రిజర్వాయర్ కు సంబంధించిన ఇతర పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈ.ఈ రాజశేఖర్, ఎఫ్.డీ.ఓ సుధాకర్, తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు, పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో అక్టోబర్ 07

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

## కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం చెపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టగా, ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రమోహన్, చేపూర్ మరియు పల్లె గ్రామాల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రాంసన్, మాజీ ఎంపీటీసీలు గంగాధర్, ఎల్కరంజిత్, సురేష్ రాజు, చిట్యాల పోశెట్టి, శాంతికుమార్, గంగసాయన్, డి.రమేష్, దాసరి నాగరాజు, డి.సాయన్న, చరణ్, నితిన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్లు పవన్ పండిట్, అయ్యప్ప శీను, వెంకట్రాం రెడ్డి, అమృత రావు, శాల ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్లు పవన్ పండిట్ హ, అయ్యప్ప శీను, నాయకులు కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

# బాల్కొండ జడ్పిటిసి ఎన్నికల బరిలో.. టిడిపి అభ్యర్థి ఉండే అవకాశం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల జెడ్పిటిసి ఎన్నికల బరిలో టిడిపి అభ్యర్థి కూడా పోటీలో ఉండనున్నట్లు సమాచారం ఉంది. ఈ మేరకు అ పార్టీ నాయకులు ఒకరు అధిష్టానాన్ని కలిసి, టికెట్ కోసం అభ్యర్థించినట్లుగా, దీనిపై అధిష్టానం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మన దేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకు పోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణ రేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్ట పడటంతో పాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశ ముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణ మయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చు మీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# లోక్ నాయక్' జయప్రకాష్ నారాయణ వర్ధంతి (అక్టోబర్ 8)



సమయజ్యోతి ప్రత్యేకం

జె.పి గా ప్రజల ఆదరాభిమానాలు పొందిన 'భారత రత్న' జయప్రకాష్ నారాయణన్ ఉత్తరప్రదేశ్ లో 1902 అక్టోబర్ 11న అర్సుదయల్, ఫుల్రాని దంపతులకు జన్మించారు. నారాయణ అతి సామాన్య కుటుంబంలో జన్మించారు. జయ ప్రకాష్ చిన్నతనం నుంచే ప్రజల మధ్యలో ఉన్న అంతరాల గురించి ఆలోచిస్తూ ఉండేవారు. 20 ఏళ్ల వయస్సులో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. తెల్లవాళ్ళు ఆయన చదువుకు ఆటంకం కలిగించారు. ఉపకార వేతనం ఆపేశారు. యువకునిగా మార్క్స్, ఎం.ఎన్. రాయ్ ల ప్రభావానికి లోనయ్యారు. కళాశాలలో చదువుతుండగానే 1920లో ప్రభావతి అనే స్వతంత్ర భావాలు గల బాలికతో వివాహం జరిగింది. ఈమె తండ్రి చంపారన్ రైతుల పక్షాన వాదించి గాంధీజీ కి సాయపడిన లాయరు. 1921లో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అనేక ప్రసంగాలు చేశారు. ఆయన సంకల్పం తనను అమెరికా దేశానికి వెళ్లేలా చేసింది. అక్కడ సాయంత్రం పూట పనులు చేసుకుంటూ ఎకనామిక్ శాస్త్రం అధ్యయనం చేశారు. పెట్టుబడిదారీ విధానం గుత్తాధిపత్యం దుష్ట ప్రభావాలు పై ఆయన థీసిస్ రాసి ప్రొఫెసర్ల ప్రశంసలు అందుకున్నారు. 1928లో ఇండియా కి తిరిగి వచ్చి సర్వోదయ ఉద్యమానికి అంకితమయ్యారు. 1929లో కాంగ్రెసులో చేరిన వీరు గాంధీజీ కి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీలోనే కార్మిక విభాగం నిర్వహించారు. స్వాతంత్రోద్యమంలో ఉద్యమాలు నడిపి జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్య నంతరం గాంధీ మరణం తరువాత సోషలిస్టు పార్టీ ద్వారా రాజకీయాలు నడిపారు. 1932లో రాసిన సోషలిజం ఎందుకు ? అనే పుస్తకంలో సామ్యవాదం పై తన అభిప్రాయాలను ఈయన స్పష్టం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ కి ఇండియా సహకారం అందించడాన్ని బాహాటంగానే విమర్శించారు. అఖిల భారత రైల్వే ఫెడరేషన్ కి అధ్యక్షులుగా పనిచేసారు. 1940 ఫిబ్రవరి లో ఈయనను అరెస్ట్ చేసి 9 నెలల తరువాత విడుదల చేసారు. 1954లో రాజకీయాలకు స్వస్తిచెప్పి సర్వోదయోద్యమం, భూదానోద్యమం లలో పాల్గొన్నారు. చాలాకాలం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండి 1975లో 'సంపూర్ణ విప్లవం' అనే నినాదంతో ప్రతిపక్షాలను ఒక్క త్రాటిపై నడిపించి జనతాపార్టీ ఏర్పాటుకు దోహదం చేశారు. అత్యవసర పరిస్థితి కాలంలో జె.పి. ఒంటరి నిర్బంధ జీవితం గడిపి, అనారోగ్యం పాలైనారు. ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయి , జనతాపార్టీ 1977లో తొలి కాంగ్రెసేతర కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పరచింది. ప్రజాస్వామ్య వాది జయప్రకాష్ నారాయణ్ లోక్ నాయక్ గా పేరు పొందారు. వీరు 1979 అక్టోబర్ 8 న తుదిశ్వాస విడిచారు. వీరి మరణానంతరం 1998లో ఈయనకు 'భారత రత్న' అవార్డ్ ప్రకటించడం జరిగింది. భారత ప్రభుత్వం ఈయన 113 వ జయంతిని పురస్కరించుకుని 'ప్రజాస్వామ్య పరిరక్షణ దినం' గా ప్రకటించింది. జె.పి చేసిన సేవలకు గుర్తింపుగా 1965లో మెగాసేసే అవార్డు ప్రకటించబడింది.

డా.జె.వి.ప్రమోద్ కుమార్

పైడిమెట్ట 9490833108.

## పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

### : సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ డివిజన్ స్థాయిలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికార్ల శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ అభిగ్నన్ మాలవ్య సందర్శించి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు క్షణ క్షణం అప్రమత్తతో ఉంటూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని అధికార్లకు సూచించారు.కార్యక్రమంలో డిఎల్పిఓ శివకృష్ణ, ఎంపీడీవోలు శివాజీ గంగాధర్ ఎంపీవ శ్రీనివాసు ఎంఈఓ రాజ గంగారాం, రిసోర్స్ పర్సన్లు సంగెం అశోక్, రాము, గంట అశోక్ పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, అక్టోబర్ 7 :

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుంరం భీమ్ వర్ధంతి

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

మండలంలో మన్నుగూడ గ్రామం నుండి కుంరం వంశీయులు కుంరం రాందాస్ ఆధ్వర్యంలో మాన్కుగూడ గ్రామం నుంచి కాలినడకన పాదయాత్రగా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని కుంరం భీం విగ్రహం వద్ద చేరుకోని ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజాలు నిర్వహించి పూలమాలలతో నివాళు లర్పించి ఘనంగా 84వ కుంరం భీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ఆధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో అవలంబిస్తున్న ప్రవేటికరణ , సరళికరణ విధానాలు ఆదివాసుల అస్తిత్వాన్ని దెబ్బతిస్తుయని ఆయన అన్నారు.కుంరం భీం స్ఫూర్తితో ఆదివాసీ సమాజం మెల్కోని ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడుకోనుటకై మారో పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా చోరబడి, భూ ఆక్రమణలకు పాల్పడుతున్న గిరిజనేతరుల వలసలను అరికట్టాలని , కుంరం భీం పోరాట ఫలితంగా కల్పించబడిన రాజ్యాంగ పరమైన హక్కులను, చట్టాలను అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయిన వాపోయారు.ఈ కార్యక్రమంలో కుంరం వంశస్థులు కుంరం రాందాస్, కుంరం శంభు,తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కోవ భగవాన్,ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్, రాజ్ గోండ్ సేవ సమితి మండల అధ్యక్షులు కోవ జాలీం, సార్మేడి పేందోర్ జైరాం, మేస్రం జంగు, ఆదివాసి నాయకులు ఉయిక లక్ష్మణ్, కుంరం చత్రుఘన్, వేడ్మ చంపత్ రావు, సోయం బోజ్జు,ఉర్వేత రోహిత్,తోడషం భూమ పటేల్, ఆత్రం భీం రావ్, పేందోర్ జగన్,పేందోర్ నాందేవ్,సలాం జాకు తదితరులు పాల్గొన్నారు



## స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ బహుజన జెండా ఎగరేస్తాం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ బహుజన జెండా ఎగరేస్తామని, బీసీ వాదానికి బీఎస్పీ పార్టీ కట్టుబడి ఉందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక ఎన్నికల బరిలో దిగి ప్రజల్లో వెళ్లి బిఎస్పీ విధానాలను తెలుపుతూ కష్టపడి మంచి ఫలితం సాధించాలని అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు మనసారా కష్టపడితే జిల్లాలో బిఎస్పి బహుజన జెండా ఎగర వెయ్యగలమని అన్నారు. బీసీ వాదానికి బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. బహుజన బిడ్డలందరూ బహుజన్ సమాజ్ పార్టీ ను ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు గాజుల శంకర్, ఎస్ కే రహీమ్ బాబా లు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శ్రీ శివ కేశవుల రథోత్సవాలు.. మంగళ హారతులతో పురస్త్రీల నీరాజనం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఊరంతా పండుగ వాతావరణం మధ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవుల ఆలయాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవాల శోభాయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రఘునాథ చార్యులు యజ్ఞాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి దేవతామూర్తులకు, శివాలయంలో వేద పండితులు హరీష్ శర్మ, పోతుకూచి పార్థసారథి నేతృత్వంలో శ్రీ గంగా సహిత ఉమామహేశ్వర స్వామి దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆయా దేవత మూర్తులను ఇరు రథాలపై ప్రతిష్టించి, పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ చైర్మన్ మిడిదొడ్డి శరయ్య, కమిటీ సభ్యులతో కలిసి రథాల ఊరేగింపును ప్రారంభించారు. భక్తులు హరిహర నామస్మరణతో హొరెత్తిస్తూ కరసేవతో స్వామివారి రథాలను పురవీధుల మీదుగా లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. పురవీధుల్లో రథాలపై దర్శనమిచ్చిన దేవతామూర్తులకు వేలాదిమంది పురస్త్రీలు, మంగళ హారతులతో నీరాజనం పలికారు. ఊరంతా పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసు, ప్రతినిధులు ఆగుల్ల రాజేశం, రామచంద్రం గౌడ్, కంచం నర్సింహులు, బండారు సత్తయ్య, తాళ్ళ రాజు, దబ్బెడ రాజు, వెంకట్ రాజిరెడ్డి, దొరగొళ్ళ బాలయ్య, జాల బిక్షపతి, వైశ్య సంఘం అధ్యక్షులు కూర బిక్షపతి పాల్గొన్నారు.





## ఆ నలుగురు.. అనాథ శవానికి అంత్యక్రియలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని శాంతినగర్ నివాసులు సునీత నాగేష్ భర్త నగేష్ లేనందున. ప్రతిరోజు రోడ్డుపై గోపాలకృష్ణ మటన్ దగ్గర బిక్షాటన చేస్తూ బ్రతుకు తెరువు కొరకు . రికాఆడదు డొక్కాడదు చాలా తీవ్ర అనారోగ్యంతో రోడ్డుపై గమనించిన మందిరం లోని భక్తులు ఆసుపత్రిలో రిమ్స్ ఆస్పత్రిలో నిన్న సాయంత్రం 6 అక్టోబర్ తేదీన ఆస్పత్రిలో చికిత్స చేస్తూ మరణించడం ద్వారా మున్సిపాలిటీ వారు మానవసేవే మాధవ సేవ సభ్యులకు గౌర అధ్యక్షులు శశికళ రెవెన్యూ ఇన్స్పెక్టర్, న్యాయవాది కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ నాయక్. సభ్యులు. నర్సింగ్. శ్రీనివాస్ శ్రీపతి వార్. వారి కూతురు, అల్లుడు,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఆయుధాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి : సిపి సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గల వారు ఆయుధ లైసెన్స్ పొందిన వారు, ఆయుధా చట్టము సెక్షన్ 21, 1959 ప్రకారం, వారి లైసెన్స్ ఆయుధాలను సంబంధింత పోలీస్ స్టేషన్లలో ఈ నెల 9 లోగా జమ చేయాల్సిందిగా నోటిఫికేషన్ జారీ చేసినట్లుగా జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ ఆయుధాలు జమ చేయని వారిపై చట్ట ప్రకారము చర్య గైకొంటమని వివరించారు. మినహాయింపు పొందగోరే వారు, నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని సంబంధిత అధికారికి వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు.



## ఆర్టీసీ ఫ్రీ టికెట్ భారాన్ని మగవారిపై మోపడం సమంజసం కాదు



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఇస్తున్న ఫ్రీ టికెట్ భారాన్ని మగవారిపై మోపడము సమంజసం కాదని బాడ్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎం.ఎ.షాహిద్ అన్నారు. ప్రభుత్వం, పెంచిన చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి.

**భద్రాద్రికొత్తగూడెం అక్టోబర్ 07 సమయజ్యోతి**

భద్రాచలం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఏ ఐ ఎల్ యు ) భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో లాయర్లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**


వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ ప్రభాకర చారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, డిగ్రీ పట్టభద్రులకు పట్టాలు అందజేశారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్, తన తండ్రి స్మారకార్థం ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రతి ఏటా నగదు పురస్కారం అందజేయనున్నట్లు దీనిలో భాగంగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగము విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమములో ముఖ్య అతిథులుగా సెస్ అధికారులు రామసుబ్బ రెడ్డి, ఎస్.రమేష్, శాఖాధిపతులు మాణిక్యం, రవీందర్, శంకరయ్య, విష్ణుకుమార్, శరణ్య, అస్మబుష్ర, మరియు కార్యాలయ పర్యవేక్షణ అధికారి మంజుల, ఉపన్యాసకులు పాల్గొన్నారు.




## కొత్తకోటలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

**దేవరకద్ర,సమయజ్యోతి అక్టోబర్ 7**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోటలో మంగళవారం బిజెపి పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి దేవరకద్ర నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించికొండ ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి స్థానం నుండి పోటీచేసి విజయం సాధించే దిశగా కృషి చేయాలని కార్యకర్తలు ఆయన సూచించారు. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని కూడా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ, మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు భరత్ భూషణ్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కోటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాసమోని సాయిరాం, ఫిలిం బోర్డు మెంబర్ పబ్బ నరేందర్ గౌడ్, స్టార్ బాలు, బాబా శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చిన్న,మూర్తి, రాజామౌళి లతోపాటు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొమురంభీం వర్ధంతి

### పూలమాల వేసి నివాళ్లు అర్పించిన కంది శ్రీనివాస రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి,మంగళవారం కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు,ఇతర శ్రేణులతో కలిసి పట్టణంలోని కొమురంభీం చౌక్ వద్ద గల భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.జల్,జంగిల్,జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు.వారి హక్కుల సాధనలో ఆయన తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన మహనీయుడన్నారు.బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడి నిలిచిన ఆదివాసీ వీరుడన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు.ప్రభుత్వం భీం ఆశయాలకనుగుణంగా పని చేస్తూ ఎన్నో మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సెడ్మకే ఆనందరావు,భూపెల్లి శ్రీధర్,శ్రవణ్ నాయక్,ఉయిక ఇందిరా,శ్రీలేఖ,కొండ గంగాధర్,గుడిపల్లి నగేష్,బండారి సతీష్,సందా నర్సింగ్,రామ్ కుమార్,దొగ్గలి రాజేశ్వరి,సుధాకర్ గౌడ్,దేవిదాస్ చారి,శాంతన్ రావు,పోరెడ్డి కిషన్,ఎంఏ షకిల్,బోనగిరి సంటెన్న,రమేష్,అశోక్,అతీఖ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమరం బీమ్ 85 వ వర్ధంతి వేడుకలు జరిపిన చర్ల ఆదివాసీ జేఏసీ

**భద్రాద్రికొత్తగూడెం అక్టోబర్ 7(సమయజ్యోతి)**

చర్ల మండల కేంద్రంలో కొమరం బీమ్ వర్ధంతి వేడుకలను చర్ల మండల ఆదివాసీ జేఏసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి. రామకృష్ణ మాట్లాడుతూ కోమరం బీమ్ చేసిన నినాదన్ని గుర్తు చేస్తూ జల్ జంగిల్ జమిన్ నినాదంతో యువత ముందుకు సాగాలని అలాగే ఆదివాసీ ఆరాధ్య దేవుడిగా కొలిచే కోమరం బీమ్ అని కోమరం బీమ్ చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూయువత ఉద్యమం చేయాలని. కోమరం బీమ్ వల్లనే మాన జాతి కి రిజర్వేషన్ 5 వ షెడ్యూల్ ఏరియా వచ్చిందని కోమరం బీమ్ ఉద్యమం ధ్వరనే 1/59,1/70.పెస లాంటి చట్టాలు వచ్చేయని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధి గా హాజరైన నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం. రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీ పితామహుడు మాన కోమరం బీమ్ అని కొనియాడారు.అలాంటి ఉద్యమం చేసిన కోమరం బీమ్ మాన జాతిలో పుట్టడం మనకు గౌరవకరణం అని ప్రతి ఒక్కరు కోమరం భీమ్ ఉద్యమ బాటలో నడవాలని చూసించారు.ఈ కార్యక్రమం లో ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు సప్కా. నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యమం కెరటం కోమరం భీమ్ అని మా నీళ్లు మాది మా అడవి మాది మా రాజ్యం మాది అని బ్రిటిష్ నిజాం ప్రభుత్వనికి వ్యతిరేకం గా ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి అని ఇప్పుడు మనం ఇలా ఉన్నాం అంటే కోమరం భీమ్ పోరాటం చేయడం వల్లే అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో చర్ల ఆదివాసీ జేఏసీ నాయకులు ఎస్ ఎక్స్ ఎంపీపీ గోంది. ముయన్న, బీరబోయిన. శేఖర్. పూనెం. వరప్రసాద్. ఇర్ప. అంజిబాబు. తాటి. వెంకటేశ్వర్లు. తాటి. శ్రీను. మడప. భరత్. తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల సన్నాహాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

రానున్న 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎజెండా అంశాలు వుల్నేరబుల్ మ్యాపింగ్,క్రిటికల్ పోలింగ్ స్టేషన్,జడ్పీటీసీ/ఎంపీటీసీ జీపీ ఎన్నికలసన్నాహాల పై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్, అదనపు కలెక్టర్ లు శ్యామలాదేవి, రాజేశ్వర్,సబ్ కలెక్టర్ యువరాజ్,ట్రైనీ కలెక్టర్ సలోని,డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జడ్పీ సీఈవో ఇంచార్జి రవీందర్, సంబంధిత అధికారులు తహశీల్దార్లు, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల సన్నద్ధత పై సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలలో ఎలక్టోరల్ రోల్స్: గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా 02.09.2025న ప్రచురించబడింది. 1.నామినేషన్లను స్వీకరించడానికి మరియు నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం ఫారం-1లో నోటీసు బోర్డును ప్రచురించడానికి ఎంపీడీఓ ఓటర్ల జాబితాను ఆర్ఓ స్టేజ్-1కి అందజేయాలి., 2.గ్రామ పంచాయతీలకు, 2025లో రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం ఎంపీడీఓ లు (4) పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితా సెట్‌లను రాజకీయ పార్టీలకు (మార్క్ చేయబడిన కాపీతో సహా) అందజేయాలి.,3.ఎంపీడీఓ లు టె-పోల్ నుండి ఓటరు స్లిప్‌ల ప్రింట్ అవుట్ తీసుకొని,దశల వారీగా పోలింగ్ తేదీకి ముందు ఓటర్లకు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయడానికి బూత్ స్థాయి అధికారులకు అందజేయాలి.,4.పోలింగ్ సిబ్బంది ఎంపీడీఓ లు పిఓ లు /ఏపీవో లు /ఓపీవో లకు 2వ శిక్షణా తరగతులను వారి వారి మండల పిఓస్/ఏపీవో స్ కేటాయింపు సమయంలో నిర్ణీత తేదీన నిర్వహించాలి.,5. 2వ దశ రాండమైజేషన్ పరిశీలకుల సమక్షంలో చేపట్టబడుతుంది మరియు ఎంపీడీఓ లు క్రింద చూపిన తేదీల ప్రకారం దశల వారీగా పోలింగ్ సిబ్బందికి ఆదేశాలను అందిస్తారు: 1వ దశ : 24.10.2025, 2వ దశ: 27.10.2025, 3వ దశ: 01.11.2025, 6. 3వ దశ రాండమైజేషన్‌ను పరిశీలకుల సమక్షంలో చేపట్టి, ఎంపీడీఓ లు దశల వారీగా క్రింద చూపిన తేదీల ప్రకారం పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు అందిస్తారు: 1వ దశ: 29.10.2025, 2వ దశ: 02.11.2025, 3వ దశ: 06.11.2025, 7.బ్యాలెట్ పేపర్లు మరియు పోస్టల్ బ్యాలెట్ :- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,జెడ్‌పిపి,ఆదిలాబాద్ బ్యాలెట్ పత్రాలను మండలాలకు పంపాలి., 8.పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఖరారు చేసిన తర్వాత ఎంపీడీఓ లు పోలింగ్ స్టేషన్ వారీగా బ్యాలెట్ పత్రాలను క్రమబద్ధీకరించి బండిల్ చేయాలి.,9. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను జారీ చేయడానికి ఎంపీడీఓ లు ఆర్ఓస్ స్టేజ్-2 కి బ్యాలెట్ పత్రాలను జారీ చేయాలి.,10.ఎన్నికల విధులకు ఎంపికైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు సమర్పించేటప్పుడు ఎంపీడీఓలు విస్తృత ప్రచారం చేయాలి. పోలింగ్ స్టేషన్లు :- అన్ని దశలలో పోలింగ్ కేంద్రాలలో ఎంపీడీఓ లు ప్రాథమిక కనీస సౌకర్యాలను అందించాలి.ఎంపిక చేసిన దుర్బల / క్లిష్టమైన పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సంఘటనలను రికార్డ్ చేయడానికి ప్రత్యక్ష వెబ్‌కాస్టింగ్ ఉన్న సాధ్యమైన పోలింగ్ స్టేషన్లను ఎంపీడీఓ లు గుర్తించాలి. అదనపు కలెక్టర్ (ఎల్ బి) టెక్నీషియన్లకు ల్యాప్‌టాప్‌లు మరియు అవసరమైన సాఫ్ట్‌వేర్ / బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ / 3జి డాంగిల్స్,వెబ్ కెమెరా నిల్వ పరికరం మరియు వెబ్‌కాస్టింగ్ కోసం స్పైక్‌లను అందించే బాధ్యతను కలిగి ఉంటారు.వుల్నేరబుల్/ క్లిష్టమైన పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ చేపట్టడానికి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ / సబ్-కలెక్టర్ మరియు ఎంపీడీఓ లు ఎస్ఈసీ జారీ చేసిన సూచనలను పాటించాలి. వాహనాలు:- ఎంపీడీఓ లు రూట్ మ్యాప్‌లు మరియు వాహనాల అవసరాలను సమర్పించాలి. లాజిస్టిక్స్:- ఎంపీడీఓ లు పంపిణీ,లెక్కింపు,సేకరణ మరియు సురక్షిత నిల్వ కేంద్రాలను గుర్తించాలి.ఉప-సర్పంచ్ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించడానికి ఎంపీడీఓ లు కౌంటింగ్ హాళ్లు మరియు సమావేశ మందిరాలను గుర్తించాలి. ఇతర అంశాలు :- సర్పంచ్ మరియు వార్డు సభ్యుల కార్యాలయానికి నామినేషన్లను స్వీకరించడానికి ఎంపీడీఓ లు 3 నుండి 4 గ్రామ పంచాయతీల క్లస్టర్‌లకు తెలియజేయాలి మరియు టామ్ టామ్ ద్వారా అన్ని గ్రామ పంచాయతీలలో విస్తృత ప్రచారం చేయాలి. రెవెన్యూ డివిజనల్ అధికారి సర్వీస్ ఓటర్ల జాబితాను సంబంధిత ఎంపీడీఓ లకు అందిస్తారు. నివారణ నిర్బంధంలో ఉన్న ఓటర్ల జాబితాను డీఎస్పీ లు సంబంధిత ఎంపీడీఓ లకు అందించాలి.ఎన్నికలకు ఎంపికైన ఉద్యోగులు /సర్వీస్ ఓటర్లు /ఇతరులకు పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ కోసం ఎంపీడీఓలు అధికారులను నియమిస్తారు మరియు శిక్షణ రోజున బ్యాలెట్ పత్రాలను కూడా జారీ చేస్తారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఎంపీడీఓ లు అన్ని ఎంపీడీఓ కార్యాలయాలలో ఫిర్యాదు సెల్ / హెల్ప్‌డెస్క్‌లను తెరవాలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా,సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని,ఎక్కడా కూడా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ముందస్తు ప్రణాళికతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 120 గుర్తించినట్లు తెలిపారు. రిషెప్షన్,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 20 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని,విత్ డ్రా,గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు.నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాల కనుగుణంగా నిర్వహిస్తూ సమయపాలనను పక్కాగా పాటించాలన్నారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా,వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించాలని నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు.అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని,వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి,అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు.నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని,దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు.నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరగా రిపోర్టును పంపించాలని,సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో,విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే,పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని,ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా,ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా,రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని,ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బంది ని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# ముమ్మరంగా బిజెపి సమావేశాలు

## -మండల పార్టీ అధ్యక్షుడు

## కృష్ణంరాజు ఆధ్వర్యంలో సమావేశాలు

**దేవరకద్ర, సమయజ్యోతి అక్టోబర్ 7**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని గోపనపల్లి, గుడిబండ, గూరకొండ గ్రామాలలో మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ నాయకుల సమావేశాలను నిర్వహించారు. దేవరకద్ర మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కృష్ణం రాజు అధ్యక్షతన ఈ సమావేశాలను నిర్వహించారు.ఈ సన్నాహక సమావేశాలలో బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు యజ్ఞభూపాల్ రెడ్డి, బిజెపి నాయకులు నారాయణరెడ్డి,అనిల్ ప్రవీణ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవలంబించాల్సిన కార్యాచరణ గురించి కార్యకర్తలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,దాసు, శీను,కృష్ణ, చెన్నప్ప,కృష్ణయ్య,అల్లావుద్దీన్, వెంకటేష్,యు రమేష్ సాగర్, గుంటి రాములు సాగర్, వనం రాములు, గొల్ల రాములు, కోట్ల సురేందర్ రెడ్డి, కృష్ణ సాగర్, మదుగం శివ, ఉప్పరి వెంకటేష్,, మండ్ల నరేష్, ఉప్పరి సత్తన్న, కొండ అనిల్ కుమార్, గుజ్జల కురుమయ్య, సతీష్,తెలుగు నవీన్, ఆకుల రాజేష్, మొల్గరి రాము, ఆటో సత్యనారాయణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎంబీబీఎస్ ఉత్తీర్ణులైన అక్క అర్చన,చెల్లెలు అమూల్య,

**సంగారెడ్డి,కంగ్టి,( సమయజ్యోతి ప్రతినిధి ) అక్టోబర్ 07**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని చందర్ నాయక్ తండా కు చెందిన రుక్మిణి బాయి పుసింగ్ నాయక్, దంపతులు బీద కుటుంబానికి చెందినవరు.జీవన ఉపాధికై అతి కష్టతరమైన జీవితాన్ని, వైద్య ఆరోగ్యశాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తూ,తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్న దృఢ సంకల్పంతో తరచుగా తమ కుమార్తెలను విద్యను అభ్యాసించాలని అంటూ ఉండేవారు. ఫుల్ సింగ్ నాయక్, ఇద్దరు కుమార్తెలు అర్చన,అమూల్య, సంగారెడ్డి జిల్లా లోని సిర్గాపూర్ మండలంలోని మారుమూల చెందర్ నాయక్ తండాకు చెందిన వారు.ఈ తాండాకు రాకపోకలకై దారి లేనటువంటి సమయంలో విద్యను అభ్యసించడానికి కష్టానికి ఇష్టంగా, ఇరువురు ఉన్నతమైన విద్యను అభ్యసించి మట్టిలో మాణిక్యంల ఎంబీబీఎస్ లో ఉత్తీర్ణులయ్యారు. అర్చన,1వ తరగతి నుంచి 2వ తరగతి బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్,3వ తరగతి నుంచి 10వ తరగతి క్లాస్ బెస్ట్ గౌట్ సీట్.ఎస్టి జోసెఫ్. సంగారెడ్డి,ఇంటర్ శ్రీ చైతన్య్య,రుద్రారం బ్రాంచ్ 10త్ మర్క్స్ 9.8%,ఇంటర్ మర్క్స్ 979%,నీట్ యూజీ 384%, ఎంబీబీఎస్ గవర్నమెంట్ కన్వీనర్ కోట సీట్ అరుంధతి మెడికల్ కాలేజీ దుండిగల్ హైదరాబాద్,లో ఉత్తీర్ణత సాధించారు. అమూల్య,1వ తరగతి నుంచి 4వ తరగతి బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్,5వ తరగతి నుంచి 10వ తరగతి రెసిడెన్షియల్ స్కూల్ హెూతి కె,జహీరాబాద్,10త్ మార్క్స్ 9.5%,ఇంటర్ మర్క్స్ 989%,నీట్ యూజీ మర్క్స్ 428%,అల్ ఇండియా ర్యాంక్ 158012 ఎంబీబీఎస్ గవర్నమెంట్ కన్వీనర్ కోట సీట్ గోట్ మెడికల్ కాలేజీ సూర్యాపేట,లో ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా తాండవాసులు, బంధుమిత్రులు,వారిని అభినందిస్తున్నారు.







# వికారాబాద్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

**వికారాబాద్, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 7, 2025,**

వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో శుభ్రత, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు.రోగులను వ్యక్తిగతంగా పలకరించి, వారు పొందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రోగులు మందుల కొరత, శుభ్రత సమస్యలను వివరించగా, కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, వైద్యులు, సిబ్బంది సమయానికి విధుల్లో ఉండాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలనే సూచనలు చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా ఆదేశించారు.కలెక్టర్ సందర్శనతో ఆసుపత్రి సిబ్బందిలో ఒక్కసారిగా చురుకుదనం నెలకొంది....



# భద్రాచలం ముత్యాలమ్మ గుడిలో దొంగలు పాడారు.

భద్రాద్రికొత్తగూడెం అక్టోబర్ 7(సమయజ్యోతి)

భద్రాచలం పట్టణంలోని గ్యాస్ గూడెం (భగవాన్ దాస్ కాలనీ) ఆవరణంలో ఉన్న.ముత్యాలమ్మ ఆలయ తాళాలు పలగొట్టి రాత్రి హుండీలో నగదును అపహరించిన దొంగలు వారం రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో హుండీ నీ అపహరించిన దుండగులు.వారం రోజుల్లో ఒకే ఏరియాలో రెండు ఘటనలు. అది కూడా రెండుసార్లు అమ్మవారు హుండీలు కావడం స్థానికలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది..



# ఆదివాసి ఆరాధ్య దైవం కొమరం భీమ్ 85 వ వర్ధంతి

భద్రాద్రికొత్తగూడెం అక్టోబర్ 7(సమయజ్యోతి)


చర్ల :ఆదివాసి ఆరాధ్య దైవం కొమరం భీమ్ 85 వ వర్ధంతి. సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ చర్ల, ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో చర్ల ఆశ్రమ పాఠశాల ఉంజుపల్లిలో కొమరం భీమ్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి, సత్కరించి ఘణ నివాళులు జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏటీఏ మండల ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మీపతి మాట్లాడుతూ కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆయన్ని ఈరోజు స్మరించుకోవడం ప్రతి ఆదివాసి నైతిక బాధ్యత అన్నారు అలాగే లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మన కొమరం భీం వర్ధంతిని ఆదివాసీల రాష్ట్ర పండుగగా ప్రకటించింది దీనికి ఆదివాసులంతా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలియజేశారు. ఆదివాసీల స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం జల్ జంగిల్ జమీన్ (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడి నిజాం రాజుల కు చుక్కలు చూపించిన మన మన్యం వీరుడు కొమరం భీమ్. ఆదివాసి గూడేలు అన్నింటికి నాయకుడిగా ఉండి మాకు సామంత రాజు లాగా ఉండాలని సగం పన్ను ఉంచుకొని సగం చెల్లిస్తే చాలు అని నిజాం రాజులు బంపర్ ఆఫర్ ఇచ్చినప్పటికీ నిస్వార్థంగా వారి ఆఫర్ ని వెంటనే తిరస్కరించి ఎవర్రా మీరు? మీకెందుకు మేము పన్ను కట్టాలి అని ప్రశ్నించారు. నీతి నిజాయితీ, నిబద్ధత కలిగిన మన ఆదివాసి నిజమైన బొబ్బిలి కొదమ సింహం మన కొమరం భీమ్ కావున ప్రతి ఒక్క ఆదివాసి కొమరం భీమ్ భావజాలాన్ని ఆశయాలని కలిగి ఉండి నిజాయితీగా ధైర్యంగా న్యాయం కోసం, ఆదివాసీల హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర నాయకులు బండ బోయిన సత్యనారాయణ పాఠశాల హెచ్ఎం గొంది విగ్నేశ్వర రావు ఏటిఏ గౌరవ అధ్యక్షులు సోయం శేషు కార్యదర్శి తాటి శ్రీను, డిప్యూటీ వార్డెన్ కొమరం కోటేశ్వరరావు గారు, ఎన్ బాబురావు , మహిళా టీచర్స్ శ్రీదేవి , జి.రాణికుమారి , పూసం. మౌనిక , తెల్లం లక్ష్మి , సున్నం కామరాజు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మన్యంకొండలో వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

## -సాంప్రదాయ రీతిలో తలంబ్రాల ఘట్టం

దేవరకద్ర, సమయజ్యోతి అక్టోబర్ 7



మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన వాహనంలో స్వామివారిని దేవస్థానం ముందున్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ సంప్రదాయరీతిలో కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకరణలో స్వామి దంపతులు భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపార్యం పర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతోపాటు దేవస్థానం పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థపై దాడి

## - భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ!

సమయజ్యోతి ప్రతినిధి (అక్టోబర్ 8,2025)




భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘోర సంఘటనలో, ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఆర్. గవాయ్ గారిపై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదు ა భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క మూలస్తంభాలపై, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భవిస్తునము.ఆ లాయర్ రాకేష్ కిశోర్ అనే వ్యక్తి, “సనాతన ధర్మం అవమానించబడింది” అనే పేరుతో షూ విసిరిన ఘటన, మరియు “తన చర్యకు దేవుడే ప్రేరణ” అని చెప్పిన వాఖ్యాలు ა భారత సమాజంలో విస్తరిస్తున్న తప్పుడు మతపరమైన ప్రేరేపణలగా భావిస్తున్నము. ఇలాంటి హింసాత్మక చర్యలు మన దేశం గర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమ న్యాయం, సౌభ్రాదుత్వం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయి.ఇది కేవలం న్యాయ మూర్తిపైనే కాదు, మన రాజ్యాంగ న్యాయవ్యవస్థ సార్వభౌమత్వంపై సవాలు! సనాతన ధర్మం అంటే ప్రజల హక్కులను కాపాడే వ్యవస్థలపై దాడి చేయడమా? న్యాయస్థానాలు ప్రజల న్యాయ హక్కుల రక్షకులు ა వాటిపై దాడి అంటే ప్రజలపై దాడి.సనాతన ధర్మం అంటే, ప్రజలను మతపరంగా, జాతిపరంగా విడదీసి దేశ ఐక్యతను ధ్వంసం చేయడమా? మతం, ధర్మం అనేవి ఐక్యతకు సాధనాలు, హింసకు కాదు.మన నమ్మకాలు మనిషిని విభజించకూడదు పరస్పర గౌరవం నేర్పించాలి.ఇటువంటి చర్యలు భారతదేశ లౌఖీకత్వానికి అవమానం మరియు భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడమే.ఈ సంఘటనపై ఈరోజు పరిగి అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర ప్రజాసంఘాలు, టి ఎం టి ఫ్ స్వేరోస్ , అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర సభ్యుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టి ఎం టీ ఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటయ్య, నరేందర్, అంజయ్య ,బుగ్గయ్య, వినోద్ కుమార్, లక్నపురం శ్రీనివాస్ బుచ్చన్న, వెంకటయ్య, రాములు, నర్సింలు, రాజేష్, శ్రీనివాస్, కృష్ణ ,హనుమయ్య మరియు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేయాలి

## : పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్,7, 2025,

పరిగి మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ, “స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయడం మనందరి లక్ష్యంగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ప్రజల జీవితాలతో ఆటలాడుతోంది” అని తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మోసపూరితమని, ఆ విషయాలను ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. “ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి” అని పిలుపునిచ్చారు.అలాగే, పరిగి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ బాకీ పత్రిక'ను విడుదల చేశారు.



# మంచిర్యాల జిల్లా కాసిపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు. నరసయ్యమాట్లాడుతూ



సమయజ్యోతి ప్రతినిధి అక్టోబర్ 8

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎలక్షన్ ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అమలు పరుస్తూ వస్తుందని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపంలో ఉన్నటువంటి సందర్భంలో జెడ్పిటిసి మొదలుకొని సర్పంచుల వరకు కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకొని మా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి బహుమానంగా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా . ఆత్మ కమిటీ చైర్మన్ సత్తయ్య కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సుధాకర్, రాజు.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం...

దోమ, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 7, 2025,



స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం
తేదీ: 08-10-2025 (బుధవారం)
సమయం: ఉదయం 11:00 గంటలకు
స్థలం: దోమ-పరిగి రోడ్‌లోని SG గార్డెన్
దోమ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించబడుతోంది.ఈ సమావేశానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, మండల మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. మండలంలోని అన్ని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తప్పక హాజరై స్థానిక సంస్థల ఎన్నికలపై జరగబోయే చర్చలో పాల్గొనాలని విజ్ఞప్తి. మీగోపాల్ గౌడ్దోమ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు..

# 9న జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం అనకాపల్లి ఎస్పీ తూహిన్ సిన్హా స్పష్టీకరణ

అనకాపల్లి,అక్టోబర్ 7(సమయజ్యోతి):

విశాఖలో జగన్ రోడ్‌షాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఇటీవలి కరూర్ ఘనట దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమ వుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు. తమిళనాడులో ఇటీవల విజయ్ నిర్వహించిన రోడ్ షోలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, వందమందికి పైగా గాయపడ్డారని గుర్తుచేశారు.

# పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం

## -పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం-సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్

## -కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి




**హైదరాబాద్,అక్టోబర్ 7(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

## కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

## ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

**హైదరాబాద్,అక్టోబర్7(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకోవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

## తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు

## అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,అక్టోబరు7 (సమయజ్యోతి):**

ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి' అని ఉత్తమ్ అన్నారు.

# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

## 12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,అక్టోబర్ 7(సమయజ్యోతి):**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# రైలు నుంచి అన్నదమ్ముల తోసివేత

## ఒకరు మృతి..ప్రణాపాయంలో మరొకరు

**హైదరాబాద్,అక్టోబరు7 (సమయజ్యోతి):**

హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళుతున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో తాజాగా షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు అన్నదమ్ముల్ని తోటి ప్రయాణికుడు రైలు నుంచి కిందకు తోసేయడంతో ఒకరు మరణించగా మరొకరు కోమాలోకి వెళ్లిపోయారు. ఘట్‌కేసర్ వద్ద ఈ దారుణం జరిగింది. బాధితులను మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్వాని సోదరులుగా పోలీసులు గుర్తించారు. అన్నకు 33 ఏళ్లు, తమ్ముడికి 30 ఏళ్లు అని చెప్పారు. వారి మధ్య ఘర్షణకు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన తమ్ముడు అక్కడికక్కడే మృతి చెందగా అన్న కోమాలోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం అతడికి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సికింద్రాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# అప్పు తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారి

## ఇంటిపై దాడిచేసి తగులబెట్టిన బాధితులు

**నల్గొండ,అక్టోబరు7 (సమయజ్యోతి):**

నమ్మిన జనానికి మాయమాటలు చెప్పి వాళ్ల దగ్గర సొమ్ములు అడ్డంగా దోచేసి, తీరా ఇవ్వమంటే, ఏళ్లకేళ్లు తిప్పించుకుంటూ నరకయాతన గురిచేసిన ఓ మాయగాడికి అప్పిచ్చిన వాళ్లంతా కలిసి గుణపాఠం చెప్పారు. అందరి దగ్గరా రూ. 10 కోట్లకు పైగా ఎగ్గొట్టిన సదరు ఘరానా చీటర్ ఇంటి పై బాధితుల దాడి చేశారు. ప్రజల సొమ్ములతో సుందరంగా కట్టుకున్న భవంతిని దగ్ధం చేసేందుకు ఉపక్రమించారు. ఇంటికి నిప్పంటించారు. నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రజలకి వడ్డీల ఆశ చూపి రూ. 10 కోట్లకు పైగా దోచేసి, తీరా తిరిగి సొమ్ములివ్వమంటే, వాటిని ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటి పై బాధితులు కక్ష కొద్దీ రెచ్చిపోయారు. ఇంటి అద్దాలు పగులగొట్టి, ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. కోర్టుకు పోయి ఐపీ పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ నాయక్ ఇంటికి ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.

# నవీన్ యాదవ్ వైపే మొగ్గు

## అధిష్టానానికి పేరు సిఫార్సు

## పోటీ నుంచి తప్పకున్న బొంతు

**హైదరాబాద్,అక్టోబరు7 (సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# ఖమ్మం పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

## నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం

## ప్రజలకు మంత్రి తుమ్మల సూచన

**ఖమ్మం,అక్టోబర్7(సమయజ్యోతి):**

ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నతమైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

## పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్

## తగు చర్యలు తీసుకోవాలసి ఇసిని ఆదేశించిన హైకోర్టు

**హైదరాబాద్,అక్టోబర్7(సమయజ్యోతి):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

# దేశం నివ్వెర పోయే ఘటన

## చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం



**న్యూఢిల్లీ,అక్టోబర్7(సమయజ్యోతి):**

దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢ త్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవు తున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యా చరణెలి వైవిధ్యభరిత భారతా వనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

# తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

## -సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం-122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు

## -కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్

**న్యూఢిల్లీ,అక్టోబరు7 (సమయజ్యోతి):**

తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుం టుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

# హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

## స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,అక్టోబరు7 (సమయజ్యోతి):**



తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపైస్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామ కాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# భారీగా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## విదేశాలకు తరలించే క్రమంలో ఢిల్లీ పోలీసుల దాడి

**న్యూఢిల్లీ,అక్టోబరు7 (సమయజ్యోతి):**

దిల్లీలో పోలీసులు భారీగా ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నారు. దాదాపు 10 టన్నుల దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6 కోట్లు వరకూ ఉంటుందని తెలిపారు. చైనాతోపాటు ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసేందుకుగానూ.. వాటిని తిరుపతి నుంచి దేశ రాజధానికి తరలించినట్లు తెలుస్తోందన్నారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించిన ఓ కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇచ్చిన నిఘా సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు దిల్లీ సౌత్ ఈస్ట్ డీసీపీ హేమంత్ తివారీ వెల్లడించారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించి తిరుపతిలో ఓ కేసు నమోదైంది. అక్కడి పోలీసుల దర్యాప్తులో భాగంగా.. వాటిని దిల్లీకి అక్రమంగా తరలించినట్లు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా.. దిల్లీ పోలీస్ ఎస్‌టీఎఫ్, ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లు కలిసి దిల్లీ తుగ్లకాబాద్‌లోని ఒక గోదాంలో తనిఖీలు చేపట్టాయి. ఎర్రచందనం నిల్వలను స్వాధీనం చేసుకున్నాయి‘ అని డీసీపీ హేమంత్ తివారీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఇర్ఫాన్, మహారాష్ట్రకు చెందిన అమిత్ సంపత్ పవార్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితులకు అంతర్జాతీయ ముఠాతో సంబంధాలు ఉన్నాయన్నారు.

# బంగారం ధరలు మరింత ప్రియం

## మళ్లీ పెరిగిన పదిగ్రాములు ధర

**హైదరాబాద్,అక్టోబర్7(సమయజ్యోతి):**

బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.




# 60కోట్ల మోసం కేసులో విచారణ

## ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి

**ముంబై,అక్టోబర్7(సమయజ్యోతి):**



ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టు బడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలు స్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

# ఆప్ నేత కేజ్రీవాల్‌కు ఊరట

## ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు

**న్యూఢిల్లీ,అక్టోబర్7(సమయజ్యోతి):**



ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్రం ఎట్టకేలకు అధికారిక నివాసం కేటాయించింది. ఇకపై 95, లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళాలో ఆయన ఉండనున్నారు. దిల్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం గత ఏడాది అక్టోబరులో ఆయన సీఎం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. దిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే గుర్తింపుపొందిన జాతీయ పార్టీ అధ్యక్షుడిగా కేజ్రీవాల్ కు తగిన నివాసం కేటాయించాలంటూ ఆప్ న్యాయపోరాటం చేసింది. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం నూతన బంగళాను కేటాయించింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన 35, లోధి ఎస్టేట్‌లోని బంగళాను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆప్ కోరింది. కానీ, దాన్ని జులైలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీకి కేటాయించింది. కేజీవ్రాల్‌కు ఇప్పుడు కొత్తగా కేటాయించిన ఇంట్లో గతంలో భాజపా నేత, జాతీయ మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు.నూతన నివాసాన్ని కేజీవ్రాల్ దంపతులు ఇప్పటికే పరిశీలించినట్లు సమాచారం. పక్కనే ఉన్న 97వ భవనంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఉంటున్నారు. ఇదిలాఉండగా.. సీఎంగా ఉన్నప్పుడు సివిల్ లైన్స్ ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఆరో నంబరు బంగళాను కేజీవ్రాల్ అధికార నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి అనేక హంగులు చేసి పునర్నిర్మించారు. ఇందులో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా విమర్శలు గుప్పించింది. ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. ఇప్పుడు ఈ భవనాన్ని ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌గా మార్చాలని దిల్లీ లోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

## -వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి-జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి

## -వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు





**విశాఖపట్నం,అక్టోబర్ 7(సమయజ్యోతి):**

గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి షాక్

## మద్యం కేసులో ముందస్తు బెయిల్ నిరాకరణ

**అమరావతి,అక్టోబర్7(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసింది. ఈ మేరకు మోహిత్ రెడ్డి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. సుదీర్ఘ వాదనల అనంతరం ఇవాళ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తుడా చైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారనేది తనపై ఆరోపణలు ఉన్నాయి. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు కేసులో ఇరికించారని, దర్యాప్తుకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు పరిగణనలోకి తీసుకొని తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టి న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

## ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

**నంద్యాల,అక్టోబర్7(సమయజ్యోతి):**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.



# పైడితల్లి సిరిమానోత్సవం ప్రారంభం

## -వేడుకలో పాల్గొన్న ప్రముఖులు-బొత్స దంపతులకు తప్పిన ప్రమాదం

**విజయనగరం,అక్టోబరు7(సమయజ్యోతి):**

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయ జయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు. ఇదిలావుంటే పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చుకున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త బొత్స సత్యనారాయణ కుటుంబానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. బొత్స కుటుంబం విజయనగరంలో శ్రీ పైడితల్లి సిరిమానోత్సవం చూస్తుండగా వేదిక కూలింది. బొత్స కుటుంబంకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయగా.. సిరిమానోత్సవం ప్రారంభమైన కాసేపటికే వేదిక ఒక్కసారిగా కూలింది. ఈ ఘటనలో బొత్స కుటుంబ సభ్యులకు ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిరిమానోత్సవ తిలకానికి ప్రత్యేకంగా అర్బన్ బ్యాంక్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. శ్రీ పైడితల్లి సిరిమానోత్సవంలో వేదిక కూలడంతో ఎస్సై అశోక్, మరో చిన్నారికి గాయాలు అయ్యాయి. ఇద్దరిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. బొత్స కుటుంబ సభ్యులు కూర్చున్న ముందర వేదిక ఒక్కసారిగా కూలింది. దాంతో బొత్స, ఆయన సతీమణి ఝాన్సీ లక్ష్మి ఒక్కసారిగా షాక్ అయ్యారు. అక్కడికి సెక్యూరిటీ రాగా.. తనకు ఏమీ కాలేదని, కింద పడిన వారికి సాయం చేయండని బొత్స సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాసిరకంగా వేదిక ఏర్పాటు చేశారని వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. సిరిమానోత్సవానికి అనుగుణంగా ఏర్పాటైన వేదిక మౌలికంగా బలహీనంగా ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని పలువురు విమర్శిస్తున్నారు.

# మద్యం మాఫియాను నడిపిందే జగన్

## తంబళ్లపల్లి కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం

## మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**విజయవాడ,అక్టోబరు7 (సమయజ్యోతి):**

ఏపీలో మద్యం మాఫియా తయారు చేసింది మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కాదా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌతాఫ్రికాలో వైసీపీ పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా..? అని నిలదీశారు. మంగళవారం కృష్ణా జిల్లాలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తంబల్లపల్లి కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచి పెట్టం, అవసరమైతే పీడీ యాక్ట్‌లు కింద కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తంబల్లపల్లి వద్ద కల్తీ మద్యాన్ని గుర్తించింది తమ ఎక్సైజ్ శాఖ అధికారులేనని స్పష్టం చేశారు. నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్నామని.. కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ వాళ్లు ఇద్దరు ఉన్నారని తెలిసిన వెంటనే.. ఆ ఇద్దరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయించామని గుర్తుచేశారు. కల్తీ మద్యంపై శాఖాపరంగా సమగ్ర విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రమాణాలతో మద్యాన్ని పరీక్షించిన తర్వాతనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



# ఉప్పాడ మత్స్యకార సమస్యలు

## పరిష్కర్ కోసం కమిటీ వేసిన ప్రభుత్వం

**అమరావతి,అక్టోబరు7 (సమయజ్యోతి):**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పరిశ్రమలు, మత్స్య శాఖ కమిషనర్లు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉంటారు. వీరితోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా నామినేట్ అయ్యే మత్స్యకార వర్గానికి చెందిన సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రమే వివాహం చేసుకున్న చెల్లి

## యువకుడిని కత్తితో పొడిచి చంపిన సోదరుడు

**గుంటూరు,అక్టోబరు7(సమయజ్యోతి):**

'ప్రేమ వివాహం' మరో యువకుడి ప్రాణాలను బలిగొంది. ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు యువకుడిపై యువతి సోదరుడు కత్తులతో దాడి చేసి హతమార్చాడు. ఈ ఘటన గుంటూరు జిల్లా పొన్నూరు రోడ్‌లో చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న లాలాపేట పోలీసులు.. మృతదేహంను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి సోదరుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తోన్న కుర్రా గణెళిశ్ అనే యువకుడు కొలకలూరుకి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి తరవాత రక్షణ కోరుతూ గుంటూరులోని నల్లపాడు పోలీసులను గణెళిశ్ ఆశ్రయించాడు. దాంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిచి మాట్లాడారు. తన సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడని గణెళిశ్‌పై యువతి సోదరుడు కక్ష పెంచుకున్నాడు. అంతా సద్దుమణిగిందని అనుకునే లోపే యువతి సోదరుడు తన ఇద్దరు స్నేహితులతో కలిసి కత్తులతో గణెళిశ్‌పై దాడి చేసి చంపేశాడు. ఈ ఘటనతో గణెళిశ్ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

## దాడి చేసిన వ్యక్తిపై చర్యకు వెంకయ్య డిమాండ్

**నెల్లూరు,అక్టోబర్7(సమయజ్యోతి):**



భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహారించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులుపై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జీలని నియమించాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

# రోహిత్ శర్మకు అన్యాయమే..!?
## మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ, ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఒక వివాదాస్పదమైన నిర్ణయం తీసుకుంది. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీని తప్పించి, యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్?కు కొత్త వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాతో జరగబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్, విరాట్ కోహ్లీ ఆడనున్నారు.. అయితే వారు ఈ సిరీస్‌లో గిల్ కెప్టెన్సీలో ఆడాల్సి ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.భారత క్రికెట్ దిగ్గజం మహ్మద్ కైఫ్ ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీని బలవంతంగా ఇచ్చారని, ఈ బాధ్యతను స్వీకరించమని అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ వయస్సులో గిల్‌కు ఈ భారీ బాధ్యత అప్పగించడం వల్ల, అతని వ్యక్తిగత ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కైఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంపై టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదని అగార్కర్ అన్నారు. పైగా, టీమిండియా వచ్చే రెండేళ్లలో తక్కువ వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ సమయానికి ముందు జట్టుకు తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండదు. అందుకే, శుభ్‌మన్ గిల్ ఈ లోపు కెప్టెన్సీ నిర్ణయాలు తీసుకునేందుకు పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే అతనికి సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు అగార్కర్ తెలిపారు.రోహిత్ శర్మ నాయకత్వంలోనే భారత జట్టు 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకుంది. దురదృష్టవశాత్తు ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయినప్పటికీ, రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ వెంటనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది.



### రిషభ్ పంత్ రీఎంట్రీ! టీమ్ ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్.

ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు ఢిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ ఢిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ – తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో ఢిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి ఢిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్?గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని ఢిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు.టెస్టుల్లో భారత వైస్–కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్?లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఇంకా ఫిట్?నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్?తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు.



### చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా?



గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు.

# సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చిన రింకూ సింగ్!



ఆసియా కప్ 2025 టోర్నీలో ఒకే ఒక్క బంతి ఆడిన టీమిండియా ఫినిషర్ రింకూ సింగ్ .. బౌండరీతో విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. టోర్నీకి ముందే ఆఖరి బంతి ఆడి, విన్నింగ్ షాట్ కొట్టాలని ఉందని బ్రాడ్ కాస్టర్ యాంకర్‌కు చెప్పిన రింకూ సింగ్.. అందుకు తగ్గట్లే ఫైనల్లోనే ఆడి టీమిండియాకు విజయాన్నందించాడు. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నా రింకూ సింగ్.. తన సోదరికి ఖరీదైన బహుమతిని ఇచ్చాడు. లక్ష రూపాయల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను గిఫ్ట్‌గా ఇచ్చి తన సోదరిని సర్‌ప్రైజ్ చేశాడు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన తల్లి, తండ్రి, సోదరితో కలిసి స్కూటీపై దిగిన ఈ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. అతని సోదరి కూడా రింకూ సింగ్‌కు థ్యాంక్స్ చెబుతూ సోషల్ మీడియా వేదికగా ఈ ఫొటోలను పోస్ట్ పెట్టింది. కొన్ని నెలల క్రితం రింకూ సింగ్ తన తండ్రికి స్పోర్ట్స్ బైక్‌ను బహుమతిగా ఇచ్చాడు. తాజాగా తన సోదరి కోరికను నెరవేర్చాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో బెంచ్‌కే పరిమితమైన రింకూ సింగ్.. వాటర్ బాయ్‌గా సేవలందించాడు. కానీ అతని అదృష్టమో ఏమో కానీ ఫైనల్ మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. క్రీజులోకి వచ్చి ఒకే ఒక్క బంతిని ఎదుర్కొని టీమిండియా విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఎన్ని బంతులాడమని కాదు, విన్నింగ్ షాట్ కొట్టమా లేదా? అని మ్యాచ్ అనంతరం రింకూ సింగ్ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ టోర్నీ అనంతరం తన స్వస్థలం అలీఘర్‌కు వచ్చిన రింకూ సింగ్.. తన సోదరి నేహాకు రూ. లక్ష విలువ గల vida vx2 ఎలెక్ట్రిక్ స్కూటర్‌ను బహుమతిగా ఇచ్చాడు. అత్యంత నిరుపేద కుటుంబం నుంచి వచ్చి స్టార్ క్రికెటర్‌గా ఎదిగిన రింకూ సింగ్.. తన మూలాలను మాత్రం మరిచిపోలేదు. ఐపీఎల్ ద్వారా వచ్చిన డబ్బుతో అలీఘర్‌లో సుమారు రూ.3.5 కోట్లకు మూడంతస్థుల భారీ భవనాన్ని కొనుగోలు చేశాడు.ఆ ఇంటికి తన తల్లి పేరు వచ్చేలా వీణ ప్యాలెస్ అని పెట్టాడు. సైకిల్, స్కూటర్‌పై గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసిన తన తండ్రికి స్పోర్ట్స్ బైక్‌ను బహుమతిగా ఇచ్చాడు. త్వరలోనే రింకూ సింగ్ ఓ ఇంటివాడు కాబోతున్నాడు. యూపీ ఎంపీ అయిన ప్రియా సరోజ్‌తో రింకూ సింగ్‌కు నిశ్చితార్థం అయిన సంగతి తెలిసిందే. ప్రియా సరోజ్‌ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రేమలోకి దింపినట్లు రింకూ సింగ్‌నే స్వయంగా వెల్లడించాడు.

# సెంచరీతో చెలరేగిన పృథ్వీ షా..!



ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2025–26 సీజన్‌కు ముందు టీమిండియా వెటరన్ బ్యాటర్ పృథ్వీ షా సెంచరీతో చెలరేగాడు. తన పాత జట్టు ముంబైతో జరిగిన వామప్ మ్యాచ్‌లో పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున బరిలోకి దిగి సత్తా చాటాడు. సుదీర్ఘ కాలం ముంబైకి ఆడిన పృథ్వీ షా.. ఇటీవలే మహారాష్ట్రకు మారాడు. మహారాష్ట్ర తరఫున బుచ్చి బాబు టోర్నీలో అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీ బాదాడు. ముంబై రంజీ టీమ్‌లో అవకాశాలు రాకపోవడం, ఆ జట్టు సెలెక్టర్లపై పృథ్వీ షా విమర్శలు గుప్పించడం, వాటికి ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు కౌంటరివ్వడం తెలిసిందే. ఫిట్‌నెస్ సరిగ్గా లేదని ముంబై సెలెక్టర్లు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనే అతను ఆ జట్టును వీడినట్లు వార్తలు వచ్చాయి. అక్టోబర్ 15 నుంచి రంజీ ట్రోఫీ 2025–26 సీజన్ ప్రారంభం కానుంది. గ్రూప్–డీలో భాగంగా జమ్ము–కశ్మీర్‌తో ముంబై తొలి మ్యాచ్ ఆడనుంది. ఎలైట్ గ్రూప్–బీలో కేరళతో మహారాష్ట్ర తొలి మ్యాచ్ ఆడనుంది. రంజీ ట్రోఫీ ప్రారంభానికి ముందు ముంబై, మహారాష్ట్ర జట్ల మధ్య మంగళవారం మూడు రోజుల వామప్ మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదిన పృథ్వీ షా.. అర్షిన్ కులకర్ణితో కలిసి 305 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన పృథ్వీ షా(186)ను షామ్స్ ములానీ ఔట్ చేశాడు. దాంతో ముంబై ఊపిరి పీల్చుకుంది. ఇప్పటి వరకు 58 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన పృథ్వీ షా 46.02 సగటుతో 4556 పరుగులు చేశాడు. గతేడాది దేశవాళీ క్రికెట్‌లో పృథ్వీ షా దారుణంగా విఫలమయ్యాడు. దాంతో ఐపీఎల్ 2025 వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. ముంబై రంజీ టీమ్‌లో శివమ్ దూబే, తుషార్ దేశ్‌పాండేతో పాటు అజింక్యా రహానే ఉండగా.. శార్దూల్ ఠాకూర్ సారథ్యం వహించనున్నాడు. మహారాష్ట్ర జట్టులో సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కేరళ ఆల్‌రౌండర్ జలజ్ సక్సెనా వంటి ఆటగాళ్లు ఉన్నారు.

# గంభీర్‌ను నిలదీస్తారనే సీనియర్లను తప్పించాడు
### టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ

టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించడం తీవ్ర చర్చనీయాంశమైంది. వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని భారత సెలెక్షన్ కమిటీ వివరణ ఇచ్చినా.. అభిమానులు సంతృప్తి చెందడం లేదు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతోనే కెప్టెన్సీ మార్పు జరిగిందని మాజీ క్రికెటర్లు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు.తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. జట్టులో గంభీర్ నిర్ణయాలను ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే రోహిత్ శర్మ, అశ్విన్, విరాట్ కోహ్లీలను జట్టు నుంచి తప్పించాడని తెలిపాడు.'సీనియర్ ఆటగాళ్లు అశ్విన్, రోహిత్, విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే హెడ్ కోచ్‌గా గంభీర్ నిర్ణయాలు నచ్చకపోతే నిలదీస్తారు. ఎందుకంటే ఈ ముగ్గురు చాలా కాలం క్రికెట్ ఆడారు. హెడ్ కోచ్, సపోర్ట్ స్టాఫ్ కంటే ఎక్కువ జట్టులో సెట్ అయ్యారు. గంభీర్ విషయంలో ఏదైనా పాయింట్ నచ్చకపోతే నిర్మోహమాటంగా అడుగుతారు. అందుకే ఈ ముగ్గురు జట్టులో లేకుండా గంభీర్ చూసుకున్నాడు.గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చాల వివాదాలు తలెత్తుతాయని భావించాను. ప్రస్తుతం జరుగుతున్న చాలా విషయాలు భారత క్రికెట్‌కు మంచివి కావు. ఆయన హెడ్ కోచ్‌గా వచ్చిన తర్వాతే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.రోహిత్, విరాట్‌లు అదే పని చేశారు. ఏ మాత్రం ఊహించని ఆటగాళ్లు జట్టులోకి రావడం, తుది జట్టులో ఆడించడం వంటి విషయాలు కూడా జరిగాయి. ఇవన్నీ గంభీర్ స్థిరంగా లేడనే విషయాన్ని సూచిస్తున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు ఎంతో చేశారు. కఠిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును నిలబెట్టారు. భారత జట్టును కొత్త శిఖరాలకు చేర్చారు. జట్టు కోసం తమ సర్వస్వం ధారపోసారు. అలాంటి ఆటగాళ్లు తమ ప్రతిష్టకు భంగం కలుగుతోందని భావించే గౌరవంగా జట్టు నుంచి తప్పుకున్నారు. నాకు తెలిసి వారికి ఇంకొంత కాలం క్రికెట్ ఆడాలని ఉంది. వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ ఇద్దరు గొప్పగా రాణించారు. వారి గణంకాలు చూస్తేనే ఈ విషయం అర్థమవుతుంది. అయితే వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల నుంచి గౌతమ్ గంభీర్ ఈ ఇద్దర్నీ తప్పిస్తాడని అనుకుంటున్నా. ఒకవేళ ఇలా చేస్తే మాత్రం అత్యంత చెత్త నిర్ణయంగా ఇది మిగిలిపోతుంది.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.





### మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తొలి విజయం
### న్యూజిలాండ్ పై సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో విక్టరీ

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తన తొలి విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 231 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ సాధారణ లక్ష్యాన్ని సౌతాఫ్రికా 40.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (101బీ 89 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో అద్భుతంగా ఆడి జట్టుకు సులభ విజయాన్ని అందించింది. సునే లూస్ (83లిబీ 114 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా అద్వితీయంగా రాణించింది. న్యూజిలాండ్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టులో కెప్టెన్ సోఫీ డివైన్ (85బీ 98 బంతుల్లో 9 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. బ్రూక్ (45బీ 37 బంతుల్లో 6 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (31), అమేలియా కెర్ (23) కొంతమేర పరుగులు సాధించారు.

# కెప్టెన్‌గా మిచెల్ మార్ష్
## వన్డే, టీ20 సిరీస్ కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్–బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు.

# కార్తికేయ తొలిహీరో.. అల్లరి నరేశ్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టర్‌రే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

# అప్పుడే ఓటీటీలోకి ఇడ్లీ కొట్టు




తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతురు తేజశ్విని

టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు.



ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు.కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహా నిర్మాతగా కూడా తేజు వ్యవ హరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

## -తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.

# టాప్ బ్యానర్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీ ప్లాన్.. శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సేలలో ఎవరో మరి..?



టాలీవుడ్‌లో అందం, అభినయంతోపాటు డ్యాన్స్‌లోనూ ఇరగదీసే అతికొద్ది మంది మోడ్రన్ భామల్లో టాప్‌లో ఉంటుంది శ్రీలీల. అదిరిపోయే గ్లామరస్ పాత్రల్లో కనిపిస్తూనే.. మరోవైపు యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేయడం ఈ బ్యూటీకున్న ప్రత్యేకత. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది శ్రీలీల. ఈ భామ ప్రస్తుతం రవితేజతో కలిసి మాస్ జాతర సినిమాలో నటిస్తోంది.ఈ మూవీ అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శ్రీలీల టీం. కాగా శ్రీలీల కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఎన్నో విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించిన టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ వైజయంతీ మూవీస్ ఈ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నట్టు వార్త ఒకటి జోరుగా నడుస్తోంది.

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది పూణే సుందరి భాగ్య శ్రీ బోర్సే. శ్రీలీలతోపాటు మరోవైపు ఈ భామ పేరు కూడా వినిపిస్తోంది. మరి వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ ఇద్దరిలో ఎవరితో లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తుందనేది ఆసక్తికంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ సినిమాపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. ఈ చిత్రానికి చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం.



# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685